**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 25.04.2024** **సమయం: 07.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

---

1. **కాంగ్రెస్ పార్టీ షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని మతం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరుకుంటోందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ ఆరోపించారు.**
2. **తమ పార్టీ మేనిఫేస్టోలు ప్రధానమంత్రి నరేంద్రమోదీని భయాందోళనకి గురిచేశాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి అన్నారు.**
3. **ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిస్ (ఈవీఎం) లు, వీవీప్యాట్లు, పేపర్ స్లిప్‌లతో - ఓట్ల లెక్కింపును పూర్తి స్థాయిలో ధృవీకరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పును వాయిదా వేసింది.**
4. **కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు దేశ వ్యతిరేక శక్తులైన PFI, SDPI వంటి సంస్థల నుంచి మద్దతు పొందుతున్నాయాని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు.**

## PM MODI:

**కాంగ్రెస్ పార్టీ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్లు తగ్గించేందుకు ప్రయ్తిస్తోందని, ఆ పార్టీ మతం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరుకుంటోందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు చత్తీస్ గడ్ లోని సర్ గుజా లోక్ సభ నియోజకవర్గం, అంబికాపూర్ నగరంలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మోదీ...**

కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల వారి హక్కులను తమ ఓటు బ్యాంకుకు మరల్చుకోవాలని చూస్తోందని ఆరోపించారు. బిజెపి మాత్రమే రిజర్వేషన్లు కాపాడుతుందని మోదీ చెప్పారు. దేశం పటిష్టంగా, స్వావలంభనతో ఉండాలని కోరుకునే ప్రజలు విపక్ష కూటమితో డిన బలహీనమైన ప్రభుత్వాన్ని కోరుకోరని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, కానీ కాంగ్రెస్ మాత్రం హింసను వ్యాప్తి చేసే వారికి మద్దతు ఇస్తోందని అన్నారు.

## RAHUL GANDHI:

తమ పార్టీ మేనిఫేస్టోలు ప్రధానంత్రి నరేంద్రమోదీని కలవరపెట్టాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సామాజిక న్యాయం సదస్సులో మాట్లాడుతూ రాహుల్... తమ పార్టీ విప్లవాత్మకమైన మేనిఫోస్టోను విడుదల చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీని భయాందోళనలకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ మేనిఫేస్టోపై మోదీ పదే పదే విమర్శలు చేయడంతో రాహుల్ గాంధి ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయ్ పత్ర పేరుతో కాంగ్రెస్ ఈనెల ప్రారంభంలో తన మేనిఫేస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈసారి మేనిఫేస్టోలో కాంగ్రెస్ పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటి లపై అధిక ప్రాధాన్యత ఇస్తోంది.

## INTERNATIONAL CONFERENCE-PM

విపత్తు నిర్వహణ మౌలిక సదుపాయాలపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు 6వ ఎడిషన్ న్యూఢిల్లీలో నిన్న ప్రారంభమైంది. మెరుగైన భవిష్యత్తు కోసం స్థిరమైన మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. విపత్తులను తట్టుకునే మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ సదస్సులో వీడియో ద్వారా ప్రసంగిస్తూ మోదీ... విపత్తులను తరచుగా ద్రవ్య మొత్తంలో కొలుస్తున్నప్పటికీ, వాటి నిజమైన సంఖ్య వ్యక్తులు, కుటుంబాలు, సంఘాల ద్వారానే ఉంటుందని అన్నారు. కొత్త ప్రాజెక్టులు,

విపత్తు అనంతర పునర్నిర్మాణ ప్రయత్నాలు రెండింటిలోనూ పటిష్టత చేర్చవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

**KISHAN:** దేశం అభివృద్ధిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాత్ర అనివార్య మైనదని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. నిన్న హైదరాబాద్ లో ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు ద్వారా జాగ్రత్తగా దేశ నాయకుడిని ఎంచుకోవాలని అన్నారు. కోవిడ్ 19 విపత్తు సమయంలో దేశానికి మోదీ ఎంతో సహాయం చేశారని, ఉచిత టీకాలు, ఉచిత బియ్యం ప్రజలకు అందజేశారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత వైద్య సహాయం, వంటగ్యాస్, రుణ సహాయం వంటి కార్యక్రమాల ద్వారా పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డారని మంత్రి చెప్పారు.

**DROUPADI MURMU**: డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో - ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ప్రొబేషనర్ల స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడూతు ద్రౌపది ముర్ము... వాతావరణ మార్పు సమస్యను గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. వాతావరణంలో మార్పుల ప్రభావాలను ఎదుర్కోవడంలో అటవీ సంరక్షణ విభాగం కీలక పాత్ర వహిస్తుందని చెప్పారు. అడవుల ప్రాముఖ్యతను మరచిపోతు ప్రజలు ఉద్దేశ పూర్వకంగా తప్పు చేస్తున్నారని అన్నారు. భూమి వంటి అమూల్యమైన వనరులకు మానవులు యజమానులు కాదని, రక్షకులు అని ఆమె చెప్పారు. అడవులను సంరక్షించడం, ప్రోత్సహించడం, పెంపొందించడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తించాలని రాష్ట్రపతి ప్రొబేషన్ అధికారులకు సూచించారు. ఈ కీలక బాధ్యతను వారు అంకితభావంతో నిర్వర్తించగలరని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ స్నాతకోత్సవంలో ఇందిరా గాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ నుండి తొంభై తొమ్మిది మంది ప్రొబేషనర్లు, భూటాన్ నుంచి ఇద్దరు ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.

**SUPREMECOURT**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) లు, వీవీప్యాట్లు, పేపర్ స్లిప్‌లతో - ఓట్ల లెక్కింపును పూర్తి స్థాయిలో ధృవీకరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తన తీర్పును వాయిదా చేసింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈవీఎంల పనితీరుపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, ఈవీఎంలు, వీవీప్యాట్ల పనితీరు, వాటి భద్రతా అంశాలను గురించి ధర్మాసనం ఎన్నికల సంఘం అధికారితో విస్తృతంగా చర్చించింది. ఏ దశలోనూ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని ఎన్నికల కమీషన్ కోర్టుకి హామీ ఇచ్చింది. అయితే ప్రస్తుత పోలింగ్ విధానాన్ని పటిష్టం చేసేందుకు అవసరమైన సంస్కరణలను పరిశీలిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పేపర్ బ్యాలెట్‌లను తిరిగి ప్రవేశపెట్టాలనే ఆలోచనతో సుప్రీం కోర్టు ఏకీభవించలేదు. ప్రస్తుతం, ప్రతి శాసనసభ సెగ్మెంట్‌లో ఎంపిక చేసిన ఐదు EVMల VVPAT స్లిప్‌లు ధృవీకరించారు.

**AMITH SHAH:**

కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు దేశ వ్యతిరేక శక్తులైన **PFI, SDPI** వంటి సంస్థల నుంచి మద్దతు పొందుతున్నాయని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. కేరళలోని అలాపుళలో నిన్న జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అమిత్ షా... ఆ రెండు పార్టీలు కేరళలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించాయని విమర్శించారు. రాష్ట్రాన్ని కుదపేసిన కరుణ్ వన్నూర్ సహకార బ్యాంకు కుంభకోణాన్ని గురించి ప్రస్తావిస్తూ మంత్రి ఈ కుంభకోణం సహకార రంగానికి తీవ్రంగా విఘాతం కలిగించిందన్నారు. ఈ కుంభకోణంపై **ed** విచారణ జరుపుతోందని, డిపాజిటర్లు తమ డబ్బు తిరిగి పొందుతారని దోషులకు శిక్ష పడుతుందని హామి ఇచ్చారు. భారత్ అణ్వాయుధ దేశమని సిపిఐ ఎం విమర్శిస్తున్నప్పటికి, ఎల్ డి ఎఫ్ ప్రభుత్వం అక్రమ ఇసుక తవ్వకాలకు, వాటిని విదేశాలకు విక్రయించడానికి మొగ్గు చూపించిందని విమర్శించారు. హింస బారి నుంచి విముక్తి పొందేందుకు ఎన్నికలు జరుగుతున్నాయని అమిత్ షా చెప్పారు. కేరళలో కాంగ్రెస్, కమ్యూనిష్టులు ఒకరికొకరు

వ్యతిరేకించుకుంటూనే ఇండి కూటమిగా ఢిల్లీలో ఒకే వేదికను పంచుకుంటుండటంతో వారి డొల్లతనం బహిర్గతమైందని అమిత్ షా విమర్శించారు.

**MALLIKARJUN KHARGE**

సమాజాన్ని రాత్రికి రాత్రే మార్చలేమని, దానికి లోతైన చర్చలు, చట్టపరమైన ప్రాతిపదికలు అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సామాజిక న్యాయ సదస్సులో మాట్లాడుతూ ఖర్గే... కాంగ్రెస్ నాయకులు ఈ రెండింటికీ భరోసా ఇచ్చారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని, మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం, విద్యా హక్కు, సమాచార హక్కు ఆహారభద్రత హక్కు వంటి పథకాలను అమలు చేయడం పార్టీ నిబద్ధతకు ఒక ఉదాహరణ అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా సదస్సులో మాట్లాడారు.

**PM GREETINGS:**

రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన స్వామి గౌతమానందజీ మహరాజ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజాన్ని - జ్ఞానం, శాంతి వైపు మళ్లించేందుకు గౌతమానందజీ మహరాజ్ - మార్గనిర్దేశం చేస్తారని మోదీ ఒక సందేశంలో పేర్కొన్నారు.

**<u>CM:</u>** కేంద్రంలో కాంగ్రెస్ తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా సికింద్రాబాద్ లో ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... జూన్ 4 తర్వాత కాంగ్రెస్ కేంద్రంలో అధికారం చేపడుతుందన్నారు.

**PM MODI:**

**The Prime Minister Narendra Modi and Senior leader of Bharatiya Janata Party, while addressing the public meeting in Ambikapur**

**city of Surguja Lok Sabha constituency of Chhattisgarh today, said that Congress has been trying to reduce the reservation of scheduled tribes and scheduled castes and wants to provide reservation on the basis of religion. Shri Modi said that Congress wants to give the rights of Scheduled Castes, Tribes and Backward Classes to its vote bank by changing the Constitution. He said that only BJP can protect reservation. Shri Modi said that people who do not want to see India strong and self-reliant want a weak government with opposition alliance in the country. He said that the BJP government at the Center is taking strict action against terrorism and Naxalism. Whereas, Congress supports those who spread violence.**

**RAHUL GANDHI**

**Senior Congress leader Rahul Gandhi has said that his party's manifesto has disturbed the Prime Minister Narendra Modi. Speaking at a Social Justice Conclave organized by the Congress, Mr. Gandhi claimed that the release of the party's revolutionary manifesto has caused panic to PM Modi. He made these remarks following PM Modi's repeated criticism of the Congress manifesto, where he alleged that congress is planning to redistribute wealth of people. Notably, Congress unveiled its manifesto earlier this month, titled 'Nyay Patra'. This time, the Congress' manifesto emphasises on 'Paanch Nyay' and 'Pachees Guarantee'.**

**AMIT SHAH**

**Senior BJP leader and Union Home Minister Amit Shah today accused the Congress and Communist parties of taking support from anti-national forces like the PFI and the SDPI. Addressing a public meeting at Alappuzha this afternoon, the BJP leader alleged that both parties encouraged terrorism in Kerala, for the sake of minority vote bank. He said under BJP rule, PFI-like organizations will not be allowed to thrive. Referring to the Karunvannur Cooperative Bank scam that rocked the state, Amit Shah said the scam brought the cooperative sector under attack. He said the scam is being probed by the Enforcement Directorate and assured that all depositors will receive their money back and**

**the culprits will be punished. Mr Shah criticised the CPI-M's opposition to India being a nuclear power and added that the country will remain a nuclear power in the interest of its national security. He pointed out that despite its opposition to India being a nuclear power, the LDF government favoured illegal mining of mineral sand and its sale abroad. He said this election is to free Kerala from the clutches of violence. The BJP leader said the I.N.D.I Alliance has been exposed completely, with the Congress and Communists sharing the same platform in Delhi while opposing each other in Kerala.**

**MALLIKARJUN KHARGE**

**Congress President Mallikarjun Kharge has said that society cannot be changed overnight and that it requires deep deliberation and a legal basis. While speaking at a Social Justice Conclave organised by Congress in Delhi, Mr. Kharge added that Congress' heroes have ensured both. He also said that Congress has a history of fulfilling promises made to people and the implementation of schemes like MGNREGA, RTE, RTI, and RIGHT TO FOOD SECURITY is a true reflection of its commitment. Senior Congress leader Rahul Gandhi also addressed the conclave.**

**DROUPADI MURMU**

**President Droupadi Murmu highlighted the pressing issue of climate change and underscored the critical role of forest conservation in combating its effects. Addressing the convocation ceremony of Indian Forest Service Probationers at Forest Research Institute in Dehradun today, the President said that mankind is deliberately making the mistake of forgetting the importance of forests. She stressed that humans are not the owners but the protectors of the earth's invaluable resources. The President encouraged probation officers to shoulder the vital duties of conserving, promoting, and nurturing forests. He expressed confidence that they would wholeheartedly fulfill this crucial responsibility. In the convocation ceremony as many as Ninety-nine probationers from the Indira Gandhi National Forest Academy, along with two trainee officers from the friendly nation**

**of Bhutan graduated from the academy's 2022-24 Course. In the current batch, Madhya Pradesh has got the maximum number of 15 officers and Uttarakhand got three officers.**

**INTERNATIONAL CONFERENCE-PM**

**The 6th edition of International Conference on Disaster Resilient Infrastructure has begun today in New Delhi and will continue till tomorrow. Prime Minister Narendra Modi has said it is important to invest in resilient infrastructure for a better tomorrow. While addresing the 6th International Conference on Disaster Resilient Infrastructure via a video message, Prime Minister Modi highlighted that while disasters are often measured in monetary terms, their true toll is felt by individuals, families, and communities. He stressed the need for resilience to be incorporated into both new infrastructure projects and post-disaster reconstruction efforts. In a world where the impact of disasters transcends borders, Prime Minister Modi urged the necessity for collective resilience among nations.**